


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com


నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం 11 మార్చి 2025 5 పేజీలు




### పంటలు కాపాడేందుకు
# అధికారులు సమన్వయంతో పని చేయాలి

- రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు
- ప్రజలకు వాస్తవ పరిస్థితులపై సమాచారం అందించాలి
- చుక్కనీరు వృధా కాకుండా సమర్థవంతంగా నీటి నిర్వహణ జరగాలి
- రబీ సాగునీటి సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రులు ఉత్తమ్, తుమ్మల, సి.ఎస్.





**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

రబీ పంటను కాపాడేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు అన్నారు.సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రబీ సాగునీటి సరఫరాపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారిలతో కలిసి, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఆశిష్ సాంగ్వాన్ అధికారులతో కలిసి క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పంటలు ఎండి పోతున్నట్లు ఎక్కువగా చేసి చూపుతూ ప్రభుత్వానికి వ్యతిరేక వాతావరణం సృష్టించే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్లు, వ్యవసాయ అధికారుల నుంచి జిల్లా కలెక్టర్లు రిపోర్ట్ తీసుకుని (మిగతా 2లో)




### సమాజంలోని మహిళలు
# అన్ని రంగాలలో రాణించాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట రెడ్డి అధ్యక్షతన మహిళా దినోత్సవ వేడుకలు సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళలు పురుషులతో పోటీ పడాలని సూచించారు. విద్యతోపాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో అభివృద్ధిని సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ మహిళలకు తగిన గౌరవం ఇవ్వాలని తెలిపారు. జిల్లా స్థానిక సంస్థల అద నపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. ప్రభు త్వం ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేస్తుందని గుర్తు చేశారు. రాజకీయంలో పురుషులతో సమానంగా పోటీలో ఉండాలని కోరారు. టిఎన్జిఎస్ జిల్లా నరాల వెంకటరెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీ య మహిళా దినోత్సవ వేడుకలు టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో జరుపు కునేం దుకు అవకాశం ఇచ్చినందుకు జిల్లా అధికారు లకు ధన్యవాదాలు తెలిపారు. ఉత్తమ సేవలంది ంచిన మహిళలకు శాలువాలు కప్పి సన్మానం (మిగతా 2లో)

## జిల్లా ఎస్పీగా రాజేష్ చంద్ర బాధ్యతల స్వీకరణ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా నూతన ఎస్పీగా రాజేష్ చంద్ర సోమవారం బాధ్యతలను స్వీకరిం చారు. ఎస్పీల బదిలీలలో భాగంగా కామారెడ్డి జిల్లా ఎస్పీగా పని చేసిన సింధు శర్మ స్పెషల్ బ్రాంచ్ బాధ్యతలకు వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీసులు ఎప్పుడు అందుబాటులో ఉండాలని చట్ట పరిధిలో గల సమస్యలను వెంట వెంటనే పరిష్కరించెందుకు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పనిచేస్తున్న పోలీసు అధికారులు నూతనంగా వచ్చిన ఎస్పీని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 95 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఏసీపీ శ్రీనివాస్, మెప్మా పీ.డీ రాజేందర్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## చిరుత ఆనవాళ్లతో భయాందోళనలో గ్రామస్తులు...



**సూర్య- నవీపేట్:**

మండలంలోని యంచ గ్రామపంచాయతీ అల్జాపూర్ శివారు చెరువు కట్టపై చిరుత పులి పాదముద్రలు సోమవారం కనిపించడంతో అటవీ శాఖ అధికారులు పరిశీలించారు. గ్రామస్తుల సమాచారం మేరకు ఫారెస్ట్ సెక్షన్ అధికారి జహుర్ హుల్ హక్ చిరుత పులి పాదముద్రలను పరిశీలించి (మిగతా 2లో)

# పంటలు కాపాడేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలి

(మొదటి పేజి తరువాయి)

విద్యుత్ శాఖ అధికారులతో కూడా సమన్వయం చేసుకుంటూ పంట నష్టం జరగకుండా, ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.రాష్ట్రంలో కొంత నీటి కొరత ఉన్న నేపథ్యంలో నీటి సరఫరా సమర్థవంతంగా చేసేందుకు నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 55 లక్షల ఎకరాలలో వరి పంట సాగు అవుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్లు వ్యవసాయ శాఖ, ఇరిగేషన్, విద్యుత్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పంట నష్టాన్ని తగ్గించాలని మంత్రి ఆదేశించారు. రాజకీయ దురుద్దేశాలతో ప్రస్తుత ఉన్న పరిస్థితిని ఎక్కువ చేసి చూపించిన, రబీ యాక్షన్ ప్లాన్ లో లేని ప్రాంతాలలో పంటలు ఎండి పోతున్నట్లు వార్తలు వచ్చిన అధికారులు, కలెక్టర్ లు వెంటనే స్పందించి ప్రజలకు వాస్తవాలు తెలిసేలా క్లారిటీ ఇవ్వాలని మంత్రి కోరారు. వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 18 లక్షల ఎకరాలు వివిధ ప్రాజెక్టు కాల్వల క్రింద, 37 లక్షలు బోర్ల క్రింద వరి పంట సాగు అవుతుందని అన్నారు. దేవాదుల ప్రాజెక్టు వద్ద జనగాం, సూర్యాపేట, యాదాద్రి జిల్లాలో కొంత మేర ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. రాబోయే 10 నుంచి 15 రోజులలో నీటి పారుదల శాఖ అధికారులతో అవసరమైన నీటి విడుదల కట్టుదిట్టంగా చేస్తూ పంటలను కాపాడే బాధ్యతను కలెక్టర్లు తీసుకోవాలని అన్నారు. ఆయకట్టు క్రింద కాలువల ద్వారా విడుదల చేసే నీటిలో ముందు టెయిల్ ఎండ్ ప్రాంతాలకు నీరు వచ్చేలా చూడాలని అన్నారు. నాగార్జున సాగర్ క్రింద ఒక ఎకరం కూడా ఎండి పోవడానికి వీలు లేదని మంత్రి సూచించారు. పోలీసుల సహకారం తీసుకొని చివరి ఆయ కట్టుకు నీళ్లు చేరేలా చూడాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న సమయం చాలా కీలకమైందని, విద్యుత్ సరఫరా, పై ప్రాంతాల్లో నీరు వృధా కాకుండా చూడడం, అవసరమైన చోట పోలీసు బందోబస్తు తీసుకోవడం వంటి చర్యలు చేపట్టాలని మంత్రి తెలిపారు. భూగర్భ జలాలు తగ్గిపోవడం, బోర్లు ఎండిపోవడం వల్ల ఎక్కడైనా సాగు నీటి ఇబ్బందులు ఉన్నవాటిని పరిశీలిం చాలని అన్నారు. పంట కోతలు వచ్చే వరకు వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఫీల్డ్ లెవల్ లో ఉంటూ స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు నీటిపారుదల శాఖ అధికారులకు, కలెక్టర్ దృష్టికి తీసుకుని రావాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో మంచి వర్షాలు కురిసినా భూగర్భ జలాలు తగ్గిపోవడానికి వరి పంట అధికంగా వేయడమే కారణమని, ఒక ఎకరం వరి పండించే నీటితో నాలుగు, ఐదు ఎకరాలలో ఆయిల్ పామ్ పంట పండుతుందని, ప్రతి జిల్లాలో అనుకూలమైన నేలలుఉన్నాయని, వీటిలో ఆయిల్ పామ్ పంట సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. బోర్ వెల్, నీటి ప్రాజెక్టులు ఉన్న ప్రాంతాల్లో రాబోయే సంవత్సరం పంటల మార్పిడి విధానం తప్పనిసరిగా చేయాలని, ఆయిల్ పామ్, హార్టికల్చర్ పంటల వైపు రైతుల దృష్టి మార్చాలని మంత్రి తుమ్మల తెలిపారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎక్కడ విద్యుత్ సరఫరా సమస్యలు లేవని అన్నారు. జనగాం జిల్లాలో పంటలు కాపాడేందుకు మోటార్ల మరమ్మత్తులు పూర్తి చేసామని, సిద్దిపేట జిల్లాలో పంటల సంరక్షణకు రంగనాయక సాగర్ రిజర్వాయర్లు ఒకటిన్నర టీఎంసీలు విడుదల చేశామని తెలిపారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తి స్థాయిలో వాడుతూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, వార్తాపత్రికల్లో వచ్చే తప్పుడు వార్తలకు స్పందించడంతో పాటు, జిల్లాలో రైతులకు సాగునీరు అందించేందుకు తీసుకుంటున్న చర్యలు, సాగు అవుతున్న పంట వివరాలు, నీటి సరఫరా చేసి కాపాడిన పంట వివరాలు కూడా పత్రికల్లో ప్రచురించేలా చూడాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులతో మాట్లాడుతూ, గత సంవత్సరం వేసవి సీజన్ లో పంటల స్థితిగతులపై వివరాలు సమర్పించాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.విక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాల రహదారి నుండి అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారని సబ్ కలెక్టర్ కి ఫిర్యాదు..

**సూర్య, బీర్కూర్**



బీర్కూర్ మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన రైతులు సోమవారం సబ్ కలెక్టర్ కిరణ్మయికి, తహసిల్దార్ లతాకి వినతి పత్రాన్ని అందజేశారు. వివరాల్లోకి వెళితే గతంలో కాలి బాట కోసం అలాగే ఎడ్ల బండ్ల వెళ్లడానికి సొంత పొలంలో నుండి కొంత మేర రైతులు రహదారి ఏర్పాటు చేసుకు న్నారూ. ఇదే అదునుగా భావించి ఈ రహదారి గుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. మంజీరాకి వెళ్ళడానికి వేరే రహదారి ఉండగా కావాలని కొంతమంది వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా ఈ రహదారి గుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారని, పంట పొలాలు దెబ్బతింటాయని విన్నవించిన పట్టించుకోకుండా వాళ్ల ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని వారు తెలిపారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకో వాలని సబ్ కలెక్టర్ కిరణ్మయికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంగాయి సత్యం, ఎంగాయి లింగం, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డి పేటలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..

**సూర్య, నాగిరెడ్డి పేట్**



మండలంలోని నాగిరెడ్డి పేట్ గ్రామానికి చెందిన బోరుగుపల్లి మహేష్ కుమార్ కు సిఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.30 వేల రూపాయల చెక్కునూ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల కోఆర్డినేటర్ సభ్యులు నరసింహారెడ్డి, గ్రామ అధ్యక్షులు సాయ గౌడ్,లు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారుల ఇంటికి వెళ్లి చెక్కులను పంపిణీ చేశారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.వైద్య ఖర్చులకోసం పేద ప్రజలు అప్పుల పాలు కాకుండా కార్పొరేట్ స్థాయి వైద్యం కోసం సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగపడు తుందన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులతో నిరుపేద కుటుంబాలు తమ ప్రాణాలను రక్షించుకుంటున్నారన్నారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సభ్యులు నరసింహారెడ్డి, గ్రామ అధ్యక్షులు సాయ గౌడ్, యూత్ అధ్యక్షులు పల్లె రాజు, బీసీ సెల్ అధ్యక్షులు మన్నే యాదగిరి, మైనార్టీ సెల్ అధ్యక్షులు షకీల్, యూత్ వైస్ ప్రెసిడెంట్ గుమస్తా రమేష్, యూత్ సెక్రటరీ మొన్నే కిషన్, నాయకులు కుమ్మరి విట్టల్, నిరుడి పెద్ద భీమయ్య, గొండ్లె సాయిలు, బోయిన సాయిలు, సోషల్ మీడియా ఇన్చార్జర్స్ మంగలి శ్రీను, గుణుకుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## మహిళ ఉద్యోగులకు ఆత్మీయ సన్మానం

### - పాల్గొన్న జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులకు సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్, టీఎన్జీవో జిల్లా ప్రెసిడెంట్ పాల్గొనడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు అన్ని రకాలుగా ప్రోత్సాహం అందిస్తే మగవారితో పాటు సమానంగా అభివృద్ధి పథంలో నడుస్తారని మహిళా ఉద్యోగులు తమ విధి నిర్వహణలో ఎంతో అనుభవపూర్వకమైన ప్రదర్శన చేస్తారని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో మాట్లాడుతూ మహిళల యొక్క కృషిని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగి లైన్మెన్ బాలరాజు పాటలతో అలరించాడు. మహిళా దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమంలో పనిపట్ల నిబద్ధత ప్రదర్శించిన మహిళా మణులకు సన్మానం చేయడం జరిగింది వారు ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు. టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు వెంకటరెడ్డి మాట్లాడుతూ మహిళా మణులు అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి పథంలో రాణిస్తున్నారని వారికి సరైన రీతిలో సహాయ సహకారాలు అందిస్తే ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని తెలియజేశారు..

## తాగునీటి ఇబ్బందులు లేకుండా కృషి చేస్తాం

**సూర్య- బిక్కనూర్**



పట్టణంలో వేసవిని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు గ్రామపంచాయతీ కార్యానివా హణాధికారి మహేష్ గౌడ్ చెప్పారు. సోమవారం పట్టణంలోని సరస్వతి గల్లీలో త్రాగునీటి పైపులైను లీకేజీకి గురికావడంతో వెంటనే స్పందించి గ్రామపంచాయతీ సిబ్బందితో యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులను చేయించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారిని జ్యోతి, గ్రామపంచాయతీ సిబ్బంది సురేందర్, జావీద్, నవీన్, పారిశుద్ధ కార్మికులు ఉన్నారు

## సమాజంలోని మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

(మొదటి పేజి తరువాయి)

చేశారు.జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ముల్క నాగరాజు, జిల్లా సహాధ్యక్షుడు చక్రధర్, కోశాధికారి దేవరాజు, మహిళ ఉపాధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, ఉపాధ్యక్షులు సాయిలు, శ్రావణ్, లక్ష్మణ్, రాజేశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతోష్ కుమార్, పబ్లిసిటీ సెక్రటరీ రాజ్ కుమార్ , సంయుక్త కార్యదర్శి అబ్దుల్ ఖదీర్, రాజమణి, శ్రీకాంత్, దత్తు సాయినాథ్ ,వివిధ తాలూకాలో అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి సృజన్, ఎల్లారెడ్డి అధ్యక్షులు మహిపాల్ కార్యదర్శి చరణ్ దోమకొండ అధ్యక్షులు సంతోష్ కార్యదర్శి రమేష్ బాన్సువాడ అధ్యక్షులు శ్రీనివాస్ మరియు వివిధ తాలూకాల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## చిరుత ఆనవాళ్లతో భయాందోళనలో గ్రామస్తులు...

(మొదటి పేజి తరువాయి)

గుర్తించారు. అల్జాపూర్ చెరువు సమీపంలో కనిపించడంతో దాహం తీర్చుకునేందుకు వచ్చి తిరిగి వెళ్లినట్లు తెలిపారు. దీనితో గ్రామస్తులు భయాందోళనకు గురి కావద్దని అటువైపు రాత్రి పూట ఒంటరిగా వెళ్లవద్దని సూచించారు. చిరుత పులి పాద ముద్రల గుర్తించామని ఈ సమాచారాన్ని ఉన్నత అధికారులకు నివేదిక పంపనున్నట్లు ఆయన తెలిపారు. గతంలో ఇదే గ్రామ శివారులో గల విఠలేశ్వర గుట్టకు బోను ఏర్పాటు చేసి చిరుతను బంధించిన విషయం తెలిసిందే. ఆయన వెంట బీట్ అధికారి సుధీర్, గ్రామస్తులు ఉన్నారు.

## పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ

**సూర్యకామారెడ్డి టౌన్**




కామారెడ్డి జిల్లా పోలీస్ అధికారిగా భాధ్యతలు తీసుకున్న జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, పట్టణ పోలీస్ స్టేషన్ నీ సోమవారం రోజున సందర్శించడం జరిగింది.. ఈ సందర్భంగా ఎస్పీ రాజేష్ చంద్ర పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న సిబ్బంది యొక్క వివరాలు, నేరాలు జరుగుతున్న తీరు, ఫిర్యాదుదారులతో ప్రవర్తించే విధానం, పోలీస్ స్టేషన్ ఆవరణను, కమాండ్ కంట్రోల్ రూంనీ, సమస్యాత్మక మరియు ముఖ్యమైన ప్రాంతాలను గురించి అడిగి తెలుసుకోవడమే కాకుండా, పోలీసుల పనితీరును మెరుగుపరుచుటకొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియచేసినారు.. అంతేగాక పట్టణంలోని ముఖమైన ప్రాంతాలను ఏఎస్పీ చైతన్య రెడ్డితో కలిసి పరిశీలించారు.

## ఆటో ఢీ కొని - విద్యార్థికి గాయాలు

**సూర్య - మోపాల్**



ఆటో ఢీ కొని ఓ విద్యార్థికి తీవ్ర గాయాలైన ఘటన నగరంలోని కంఠెశ్వర్ మీ సేవ కేంద్రం వద్ద చోటు చేసుకుంది. ఈ ఘటనలో విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి స్థానికులు వెంటనే అస్పత్రికి తరలించారు. వివరల్లోకి వెళ్తే సుభాష్ నగర్ లోని కాకతీయ ఒలింపియాడ్ లో విద్యార్థి కౌసిక్ 9వ తరగతి చదువుతున్నాడు. సోమవారం ఉదయం స్కూల్ కు వెళ్లేందుకు కాంటేశ్వర్ లోని మీ సేవ కేంద్రం వద్ద సైకిల్ పై రోడ్డు దాటుతుండగా ఆటో బలంగా ఢీ కొట్టింది. దీంతో కౌసిక్ తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే స్పందించిన స్థానికులు స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. బాలుడి తండ్రి ప్రసాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

## ఇందిరమ్మ నమూనా ఇల్లుకు మ్యాపింగ్

**సూర్య మాక్లూర్**



మండలంలోని ముల్లంగి (బి) గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం అధికారులు మ్యాపింగ్ సోమవారం చేశారు. ఈ సందర్భంగా పైలెట్ గ్రామంగా ముల్లంగి (బి) గ్రామాన్ని మండలంలో ఎంపిక చేశారు. గృహ నిర్మాణ అధికారి పిడి ప్రభు,ఏఈ సత్యనారాయణ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం గ్రామంలో మ్యాపింగ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్, కార్యదర్శులు రామ గౌడ్,రాకేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం సావిత్రిబాయి పూలే..

## - దళిత నాయకులు నీరడి రాములు..

**సూర్య,బీర్కూర్**

మనదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు మహిళలకు మొదటి పాఠశాల స్థాపించిన, సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే అని, సమాజంలో మహిళా విద్యపట్ల వ్యతిరేకత ఉన్న కాలంలో తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలిగా ఎదిగిన గొప్ప మహిళ సావిత్రిబాయి పూలే అని కొనియాడుతూ కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలంలోని బరంగ్ ఏడ్గి గ్రామంలో దళిత నాయకులు నీరడి రాములు ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దళిత నాయకులు నీండి రాములు మాట్లాడుతూ అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు, సంపద వంటి సమస్త హక్కులు నిరాకరింపబడిన దేశంలో ఆనాటి సమాజపు కట్టుబాట్లను, మనువాద సంప్రదాయాలను, ఆధిపత్యవర్గాలను ధిక్కరించి భారత దేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా



పాఠశాలలు ప్రారంభించి సమాజంలో ఎన్ని అవమానాలు ఎదురైనా మడమ తిప్పని ధీశాలి ఆమెను ఆదర్శంగా తీసుకోవాలి అని తెలిపారు. భారతదేశ చరిత్రలోనే సామాజిక విప్లవకారుడిగా ఘనతకెక్కిన జ్యోతిబా పూలే సతీమణే సావిత్రిబాయి పూలే కులమతాల పేరుతో తరతరాలుగా అణచివేతకు గురైన నిమ్నజాతి ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిభాపూలే అర్థాంగి ఆమె. భర్తకు తగ్గ భార్యగా సావిత్రి కూడా ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారు. భారతదేశంలో మహిళా విద్యకు పెద్దపీట వేస్తూ, ముఖ్యంగా అట్టడుగు వర్గాలకు చెందిన స్త్రీలు చదువు కొనేందుకు ఆమె పాఠశాలలు సైతం ప్రారంభించారు. విద్యార్థినిలు కూడా సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదివి అన్ని రంగాల్లో రాణించాలని కోరుతున్నాను. సమాజంలో తల్లిదండ్రులు బాల్య వివాహాలను జరిపించకుండా తమ పిల్లలను మంచి చదువులు చదివేలా ప్రోత్సహించాలి. దేశంలో ఆడపిల్లలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టేలా ప్రభుతాల్వు కూడా కఠినమైన చట్టాలు తీసుకురావాలి, అమలు చేయాలి. సావిత్రి బాయి పూలే ఆశయాలను కొనసాగిద్దామన్నారు. క్రాంతి బాయిగా ప్రజలందరూ పిలుచుకునే శ్రీమతి కీ.శే. సావిత్రి బాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమెకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వరూప, సాగరిక, పద్మ, నాగమణి, రాధా, సాయిలు, బస్వంత్ పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఇంగ్లీషు పరీక్ష ప్రశాంతంగా జరిగింది

## - జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలలో భాగంగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా జరిగాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. సోమవారం రోజున ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 38 కేంద్రాలలో 8072 మంది విద్యార్థులకు గాను 7921 మంది విద్యార్థులు హాజరు కాగా, 151 మంది గైర్ హాజరయ్యారని తెలిపారు. ఇందులో 6792 మంది విద్యార్థులు జనరల్ అభ్యర్థులకు గాను 6683 మంది హాజరు అయ్యారని, 109 మంది గైర్ హాజరు అయ్యారని, వొకేషనల్ కోర్సులో 1280 మందికి గాను 1238 మంది హాజరు కాగా 42 మంది విద్యార్థులు గైర్ హాజరయ్యారని తెలిపారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు మొదటి ప్రాధాన్యత

## - సీపీ, సాయి చైతన్య

**సూర్య - మోపాల్**



శాంతి భద్రతల పరిరక్షణ మొదటి ప్రాధాన్యత అని నిజమాబాద్ కొత్త సీపీ గా బాధ్యతలు స్వీకరించిన సాయి చైతన్య స్పష్టం చేశారు. నిజమాబాద్ జిల్లా కేంద్రములోని పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజమాబాద్ పోలీష్ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షనతో పాటు మహిళలరక్షణకు ప్రత్యేక చొరవ తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. శాంతి భద్రతలకు విగాదం కలిగించే వారి పై కఠిన చర్యలు తప్పవన్నారు. అక్రమ దందాలు, ప్రజలకు ఇబ్బంది కల్గించే కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామన్నారు అందరి సహకారంతో నేరాలను నియంత్రించేందుకు ప్రత్యేక కృషి చేస్తానన్నారు.



# ఉపాధి హామీలో అవినీతిని వెలికి తీసేందుకు సామాజిక తనిఖీ

## - డిఆర్డిఓ సాయిగౌడ్

**సూర్య మాక్లూర్**

ఉపాధి హామీ పథకం లో అవినీతి జరగకుండా,జరిగిన అవినీతిని వెలికి తీసేందుకు సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నామని డి ఆర్ డి ఓ సాయ గౌడ్ అన్నారు.మాక్లూర్ మండల పరిషత్ అభివృద్ధి ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన ఉపాధి హామీ సామాజిక తనిఖీ మండల ప్రజా వేదికలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మండలంలో జనవరి 2023 నుంచి మార్చి 2024 వరకు జరిగిన పనులకు గాను కూలీలకు చెల్లించిన రు.5 కోట్ల వేతనాలను చెల్లించింది.ఇందులో భాగంగా సామాజిక తనిఖీ బృందం గత వారం రోజులుగా గ్రామాల్లో తిరుగుతూ చేపట్టిన సామాజిక తనిఖీ వివరాలను ప్రజవేదికలో వెల్లడించారు.ఆయా గ్రామాలలో మాస్టర్లలో సంతకాలను దిద్దుతూ పేమెంట్ చేశారన్నారు.ఓ గ్రామంలో ఏకంగా చనిపోయిన వ్యక్తి యొక్క సంతకం చేసి డబ్బులు ఖాజేశారు.చాలా మట్టుకు గ్రామాల్లో నాటిన మొక్కలు చనిపోయాన్నారు.పంపిణీ లోపం వల్ల నర్సరీల్లో మొక్కలు అలాగే ఉండి పోయాన్నారు.ఒకరి పేరుపై మరొకరిని పనికి పంపిస్తూ డబ్బులు మింగేశారన్నారు.అవినీతి జరిగిన గ్రామాల్లో డబ్బులు రికవరీ చెపీస్తామని డిఆర్డిఓ సాయ గౌడ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మారెడ్డి,సుపరిడెంట్ చారి, ఎపీఓ ఓంకార్,పంచాయతీ కార్యదర్శులు,టెక్నికల్ అసిస్టెంట్లు,ఉపాధి హామీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

**సూర్య- బిక్కనూర్**



రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర సూచించారు. జిల్లా నూతన ఎస్పీగా పదవి బాధ్యతలు చేపట్టిన రాజేష్ చంద్రను సోమవారం ఎస్సై ఆంజనేయులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మండల పరిధిలో 44వ జాతీయ రహదారి 20 కిలోమీటర్లు విస్తరించి ఉన్నందున రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయని, రోడ్డు ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే మండలంలో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.



# పైలట్ ప్రాజెక్ట్ ద్వారా మల్లాయి పల్లి గ్రామం లో ఇందిరమ్మ ఇల్ల నిర్మాణం.

## - ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సహకారంతో పేదోడి ఇంటికల నిజమైన వేళ

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలోనీ మల్లయ్య పల్లి గ్రామంలో పైలట్ ప్రాజెక్టు ద్వారా ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో భాగంగా అర్హులైన వారు ఇండ్ల నిర్మాణం కొరకు సోమవారం హౌసింగ్ ఏ ఈ అశోక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా బూమి పూజ చేశారు. అర్హులైన లబ్ది దారులు ఆనందంతో ఎమ్మెల్యే మదన్ మోహన్ కు ధన్యవాదాలు తెలిపారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు చాలా సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా అలాగే అధికార ప్రతినిధి గోపికృష్ణ , శంకర్ అన్న, వెంకన్న , గ్రామ పంచాయతీ సెక్రెటరీ రాజయ్య అలాగే హౌసింగ్ ఏఈ అశోక్ లబ్ధిదారులు గ్రామ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన దీక్ష

**సూర్య రెంజల్**

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పూర్తి అయ్యేవరకు వివిధ రకాల ఉద్యోగ ఫలితాలను నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నిరసన దీక్షలను చేపట్టడం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లసింగారి భూమయ్య అన్నారు. సోమవారం రెంజల్మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్షల కార్యక్రమాలు చేపట్టారు.సుప్రీం కోర్ట్ తీర్పు వచ్చిన రోజే నిండు శాసన సభలో మాటిచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వర్గీకరణ ప్రకారమే ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు.ఎస్సీ వర్గీకరణ బిల్లు పెడుతాం అని చెప్పి.. దానికి విరుద్ధంగా ఫలితాలు ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.వర్గీకరణ పూర్తయ్యేవరకు అన్ని రకాల ఉద్యోగ నియామకాలను ఆపాలి.ఈ దీక్షలో ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బండారి పోశెట్టి, ఎమ్మెస్పి నాయకులు జాధవ్ ఫకిర నాయక్, బండారి భూమన్న, బంటు సాయిలు, బండారి సాయిలు, బొమ్మ పోశెట్టి, బొమ్మ వడ్డెన్న, డప్పు గంగారా, తాడే0 అబ్బయ్య, బండారి అశోక్, బండారి రాములు ,భూమన్న తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రెండుపడక గదుల ఇళ్లు మంజూరు, రైతు భరోసా, మున్సిపల్ వార్డుల్లో పారిశుధ్య కార్యక్రమాలు, మున్సిపల్ రోడ్లు ఆక్రమణ, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ రోజు ప్రజావాణి లో (101) ఫిర్యాదులు అందాయి.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న అర్జీలపై చర్యలు చేపట్టి దరఖాస్తు దారునికి సమాచారం అందించాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ సీఈవో చందర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా సమైక్య నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక ఐకెపి కార్యాలయంలో మండల సమైక్య నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మహిళా సమైక్య అధ్యక్షురాలిగా కుమ్మరి రాజమణి, కార్యదర్శిగా తొగరి లక్ష్మి కోశాధికారిగా సునీత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సమైక్య అభివృద్ధి కోసం తమ వంతుగా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిపిఎం సుధాకర్, డి ఎం జి రామచంద్ర గౌడ్,ఏపిఎం శ్రీనివాస్, రాజంపేట ఏపిఎం సాయిలు మహిళా సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## - జిల్లా ఇంటర్ నోడల్ అధికారి షేక్ సలాం

**సూర్య ,నాగిరెడ్డిపేట్**

జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇంటర్ నోడల్ అధికారి షేక్ సలాం సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయన సోమవారం నాగిరెడ్డి పేట్ మండల కేంద్రంలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ గురించి, పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలను ఆయన ఎగ్జామ్స్ చీఫ్ సూపరింటెండెంట్ అక్కం విష్ణు ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా షేక్ సలాం మాట్లాడుతూ జిల్లాలో సోమవారం జరిగిన పరీక్షల్లో జిల్లాలో 8072 మంది విద్యార్థులకు గాను 7921 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్టు 151 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు. అందులో



జనరల్ 6792 మంది విద్యార్థులకు గాను 6683 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 109 మంది విద్యార్థులు గరజరైనట్టు, ఒకేషనల్ పరీక్షలో 1280 మంది విద్యార్థులకు గాను 1238 మంది విద్యార్థులు హాజరు కాగా 42 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజర్ అయినట్టు ఆయన తెలిపారు. అలాగే నాగిరెడ్డిపేట పరీక్ష కేంద్రాన్ని జిల్లా ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు సైతం తనిఖీ చేశారు. నాగిరెడ్డిపేట పరీక్షా కేంద్రంలో సోమవారం జరిగిన సెకండ్ ఇయర్ ఇంగ్లీష్ పరీక్షకు 184 మంది విద్యార్థులకు గాను 178 మంది విద్యార్థులు హాజరైనట్టు, 6 గురు విద్యార్థులు పరీక్షకు గైర్హాజరైనట్టు చీఫ్ సుపరింటెండెంట్ విష్ణు తెలిపారు. ఇదివరకు నాగిరెడ్డిపేట పరీక్షా కేంద్రంలో డివో గా విధులు నిర్వహించిన అంజయ్య మెడికల్ లీవ్ పై వెళ్లడంతో అతని స్థానంలో తాడ్వాయి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన మల్లేశం ను డివో గా ఉన్నత అధికారులు నియమించారని విష్ణు తెలిపారు. అలాగే ఈ పరీక్షా కేంద్రంలో ఇదివరకు పనిచేసిన ఇన్విజిలేటర్లను తొలగించి, వారి స్థానంలో అధికారులు సోమవారం కొత్త ఇన్విజిలేటర్లను ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు.

# ఎల్లారెడ్డి మండల కమిటీ ఆధ్వర్యంలో,సభ్యత, లేబర్ కార్డు పామ్ అందజేత .

## - ఎల్లారెడ్డి మండల కమిటీ అధ్యక్షులు మర్లు సాయిబాబు

**సూర్య ఎల్లారెడ్డి**

కార్మికులు ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలి, లేబర్ కార్డు చేసుకోవాలి .అని భవన నిర్మాణ కార్మిక అధ్యక్షుడు మరో సాయిబాబా సోమవారం బిక్కనూరు గ్రామంలో కోరారు అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి మండలంలో ప్రత్యేకంగా.కార్మికులకు డబల్ బెడ్ రూమ్లు నిర్మించి కార్మికులకు అందజేయాలి అని అన్నారు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకొని. నిజమైన కార్మికులకు ప్రతి మండలంలో.500 గజాల. స్థలంలో కార్మికుల కొరకు. కమిటీ హాల్. నిర్మించాలని ప్రభుత్వానికి కోరుతున్నట్లు తెలిపారు, వెల్ఫేర్ బోర్డు ద్వారా. సంక్షేమ పథకాలు.నిజమైన కార్మికులకు మాత్రమే బెనిఫిట్. అందించాలని అన్నారు అధికారులు సర్వే చేసి బోకస్. కార్డులు ఉంటే వెంటనే తొలగించాలి అని కోరారు, మధ్యవర్తులు బోకస్ కార్డులు. బెనిఫిట్. చేసి.ఉంటే.చట్టపరంగా శిక్షించాలి. ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భిక్కనూరు.గ్రామ. కార్మికులు. మ్యాతరి ఆంధ్రయ. మ్యాతరి జయరాజ్ .మద్దెల ప్రకాష్ బోయని సాయిలు.



చెరిపల్లి సాయిలు. ముల్కి సురేందర్ . దుంపల లక్ష్మణ్ . మల్లెపు నర్సింలు. కన్నా రెడ్డి సాయిరా%శీ% తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాల రహదారి నుండి అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారని సబ్ కలెక్టర్ కి ఫిర్యాదు..

**సూర్య. బీర్కూర్**

బీర్కూర్ మండలంలోని కిష్టా పూర్ గ్రామానికి చెందిన రైతు లు సోమవారం సబ్ కలెక్టర్ కిరణ్మయికి, తహసిల్దార్ లతాకి వినతి పత్రాన్ని అందజేశారు. వివరాల్లోకి వెళితే గతంలో కాలి బాట కోసం అలాగే ఎడ్ల బండ్ల వెళ్లడానికి సొంత పొలంలో నుండి కొంత మేర రైతులు రహదారి ఏర్పాటు చేసుకు న్నారూ. ఇదే అదునుగా భావించి ఈ రహదారి గుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. మంజీరాకి వెళ్ళడానికి వేరే రహదారి ఉండగా కావాలని కొంతమంది వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా ఈ రహదారి గుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారని, పంట పొలాలు దెబ్బతింటాయని విన్నవించిన పట్టించు కోకుండా వాళ్ల ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని వారు తెలిపారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకో వాలని సబ్ కలెక్టర్ కిరణ్మయికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంగాయి సత్యం, ఎంగాయి లింగం, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ ఉద్యోగులకు ఆత్మీయ సన్మానం

### - పాల్గొన్న జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులకు సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్, టీఎన్జీవో జిల్లా ప్రెసిడెంట్ పాల్గొనడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు అన్ని రకాలుగా ప్రోత్సాహం అందిస్తే మగవారితో పాటు సమానంగా అభివృద్ధి పథంలో నడుస్తారని మహిళా ఉద్యోగులు తమ విధి నిర్వహణలో ఎంతో అనుభవపూర్వకమైన ప్రదర్శన చేస్తారని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో మాట్లాడుతూ మహిళల యొక్క కృషిని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగి లైన్మెన్ బాలరాజు పాటలతో అలరించాడు. మహిళా దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమంలో పనిపట్ల నిబద్ధత ప్రదర్శించిన మహిళా మణులకు సన్మానం చేయడం జరిగింది వారు ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు.

## తాగునీటి ఇబ్బందులు లేకుండా కృషి చేస్తాం

**సూర్య- బిక్కనూర్**

పట్టణంలో వేసవిని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు గ్రామపంచాయతీ కార్యానివాహణాధికారి మహేష్ గౌడ్ చెప్పారు. సోమవారం పట్టణంలోని సరస్వతి గల్లీలో త్రాగునీటి పైపులైను లీకేజీకి గురికావడంతో వెంటనే స్పందించి గ్రామపంచాయతీ సిబ్బందితో యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులను చేయించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారిని జ్యోతి, గ్రామపంచాయతీ సిబ్బంది సురేందర్, జావీద్, నవీన్, పారిశుద్ధ కార్మికులు ఉన్నారు.

## నాగిరెడ్డి పేటలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..

**సూర్య, నాగిరెడ్డి పేట్**

మండలంలోని నాగిరెడ్డి పేట్ గ్రామానికి చెందిన బోరుగుపల్లి మహేష్ కుమార్ కు సిఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.30 వేల రూపాయల చెక్కునూ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల కోఆర్డినేటర్ సభ్యులు నరసింహారెడ్డి, గ్రామ అధ్యక్షులు సాయ గౌడ్,లు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారుల ఇంటికి వెళ్లి చెక్కులను పంపిణీ చేశారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.వైద్య ఖర్చులకోసం పేద ప్రజలు అప్పుల పాలు కాకుండా కార్పొరేట్ స్థాయి వైద్యం కోసం సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగపడు తుందన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులతో నిరుపేద కుటుంబాలు తమ ప్రాణాలను రక్షించుకుంటున్నారన్నారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సభ్యులు నరసింహారెడ్డి, గ్రామ అధ్యక్షులు సాయ గౌడ్, యూత్ అధ్యక్షులు పల్లె రాజు, బీసీ సెల్ అధ్యక్షులు మన్నే యాదగిరి, మైనార్టీ సెల్ అధ్యక్షులు షకీల్, యూత్ వైస్ ప్రెసిడెంట్ గుమస్తా రమేష్, యూత్ సెక్రటరీ మొన్నే కిషన్, నాయకులు కుమ్మరి విట్టల్, నిరుడి పెద్ద భీమయ్య, గొండ్లె సాయిలు, బోయిన సాయిలు, సోషల్ మీడియా ఇన్చార్జర్స్ మంగలి శ్రీను, గుణుకుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలు ...417ఆబ్సెంట్....

## ఇంటర్ బోర్డు స్క్వాడ్ బృందాల తనిఖీ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఇంటర్మీడియట్ పరీక్షలు సోమవారం రెండవ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు. మొత్తం 417 మంది విద్యార్థులు ఆబ్సెంట్ అయ్యారని తెలిపారు. జిల్లాలో మొత్తం 16,297 మంది విద్యార్థులకు గాను15,880 విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలియజేశారు. మొత్తం 97.4 శాతం విద్యార్థులు పరీక్షలు రాయగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించామని తెలియజేశారు.ఇంటర్ బోర్డు పరీక్షల విభాగం నుండి విశ్వేశ్వర్ బృందం పలు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించారు. జిల్లాలో మొత్తం 57 పరీక్ష కేంద్రాలకు గాను 51 పరీక్ష కేంద్రాలను తనిఖీలు చేశారు.. జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులతో పాటు తాను ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లు, హై పవర్ కమిటీ, బల్క్ అధికారి, కస్టోడియన్లు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి పర్యవేక్షణ చేసారని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలియజేశారు. జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపూడి రవికుమార్ నిజామాబాద్ పట్టణంలోని ఆర్యనగర్, వినాయకనగర్ ఎస్సార్ జూనియర్ కళాశాలలు, డిచ్పల్లి మోడల్ జూనియర్ కళాశాల, డిచ్చిపెల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిచ్చిపల్లి లోని ఎస్విఆర్ జూనియర్ కళాశాలను, ధర్మారంలోని సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాల, వెక్టార్ జూనియర్ కళాశాల లను తనిఖీ చేసి సమీక్షించారు. హై పవర్ కమిటీ శ్రీనాథ్ ఆధ్వర్యంలో 7 జూనియర్ కళాశాలలు, పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య, రజీయుదిన్ అస్లాం, కనకమహాలక్ష్మి 9 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నర్సయ్య, బాలాజీ, యమున బృందం 20 పరీక్ష కేంద్రాలను, సిటింగ్ స్కాడ్ బృందాలు ఆరు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. బల్క్ అధికారి బుద్ధిరాజ్ మూడు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించారు.

## భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలం తలమడ్ల గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణ మండప నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామ ముదిరాజ్ సంఘ సభ్యులు మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు కళ్యాణ మండప నిర్మాణానికి ఆర్థిక సహకారం అందిస్తున్న ఎమ్మెల్యేకు ముదిరాజ్ సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా బెస్త శాంత

**సూర్య, నాగిరెడ్డి పేట్**

మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా రెండవసారి గోపాల్ పేట్ గ్రామానికి చెందిన బెస్త శాంత ఎన్నికైనట్లు ఎల్లారెడ్డి ఐకెపి ఎపిఎం ప్రసన్న రాణి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో మండల సమాఖ్య సాధారణ సమావేశం నిర్వహించి, మండల సమైక్య నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా ఎల్లారెడ్డి ఏపిఎం ప్రసన్నరాణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1995 మ్యాక్స్ చట్ట ప్రకారం మండల మహిళా సమాఖ్య విధుల గురించి మహిళలకు అవగాహన కల్పించారు. మండలంలో ఉన్న 32 గ్రామ సంఘాల నుండి దగ్గర్లో ఉన్న రెండు, మూడు గ్రామ సంఘాలను కలిపి ఒక నియోజకవర్గంగా మొత్తం తొమ్మిది నియోజకవర్గాలుగా ఏర్పాటు చేశారు. ఒక్కో నియోజకవర్గం నుండి ఒకరు కార్య నిర్వాహక సభ్యురాలుగా ఎన్నికల నిర్వహించడం జరిగిందన్నారు. కార్యనిర్వాక కమిటీ 9 మంది సభ్యుల నుంచి ముగ్గురు పాలకవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందని ఆమె తెలిపారు. మండల సమాఖ్య అధ్యక్షురాలుగా బెస్త శాంత, కార్యదర్శిగా నాయికోటి మంజుల, కోశాధికారిగా బోయిని మమతలను ఎన్నుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఏపీఎం జగదీష్ కుమార్, సీసీలు రమేష్, దత్తు, నారాయణ, శ్రీనివాస్ రెడ్డి, రషీద్, ఆయా గ్రామాల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

